
హిమాయత్‌నగర్‌లో ఓటు వేసిన న్యాయమూర్తి విజయ్‌సేనారెడ్డి


కోకాపేటలో మాజీ జెడ్పీటీసీ ముంగి జ్యోతి దంపతులు


ఓటు వేసిన వెంగళరావునగర్ కార్పొరేటర్ దేదీప్య


మణికొండ 13వ వార్డులో ఓటుహక్కును వినియోగించుకున్న శ్వేత దంపతులు


లోక్‌సభ ఎన్నికల్లో ఓటు వేసిన నవీన్‌యాదవ్ దంపతులు


ఓటు హక్కును వినియోగించుకున్న హేమలత యాదవ్ దంపతులు

# సజావుగా సాగిన ఎన్నికలు

**● ప్రశాంతంగా ముగిసిన లోక్‌సభ ఎలక్షన్ ● రాజేంద్రనగర్‌లో 50.54, జూబ్లీహిల్స్ 45.79 శాతం, ఖైరతాబాద్ నియోజకవర్గంలో 47.65శాతం పోలింగ్ నమోదు ● పూర్తయిన ఓట్ల పండుగ**

రాజేంద్రనగర్/ఖైరతాబాద్/జూబ్లీహిల్స్, మే 13: చేవెళ్ల, సికింద్రాబాద్ లోక్‌సభ ఎన్నికలు రాజేంద్రనగర్, ఖైరతాబాద్, జూబ్లీహిల్స్ నియోజకవర్గాల్లో సోమవారం ప్రశాంతంగా జరిగాయి. ఉదయం 7 నుంచి ప్రారంభమైన ఓటింగ్ ప్రక్రియ మందకొడిగా సాగుతూ సాయంత్రానికి పుంజుకుంది. కొన్ని ప్రాంతాల్లో ఆశించిన స్థాయిలో పోలింగ్‌శాతం నమోదు కాకపోవడంతో అభ్యర్థుల్లో ఉత్కంఠ నెలకొంది. ప్రతి ఎన్నికల కేంద్రంలో ఒక్కో పోలింగ్ బూత్‌కు ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులతో పాటు మైక్రోఅబ్జర్వర్, మరో సిబ్బంది మొత్తం నలుగురి చొప్పున పోలింగ్ బూత్‌లకు ఎన్నికల నిర్వాహణకు నియమించారు. అయితే లోక్‌సభ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. రాజేంద్రనగర్‌లో 50.54, జూబ్లీహిల్స్ 45 శాతం, ఖైరతాబాద్ నియోజకవర్గంలో 47.65శాతం పోలింగ్ నమోదు అయినట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. ఎన్నికలు శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు కేంద్ర రిజర్వ్‌డ్ పోలీసు బలగాలు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో 200 మీటర్ల దూరం వరకు 144 సెక్షన్‌ను అమలు చేశారు.

**పోలింగ్ సరళి..**

ఉదయం 7గంటల నుంచి మొదలైన పోలింగ్ మందకొడిగా పుంజుకుంటూ మధ్యాహ్నం వరకు కొంత మెరుగైనట్లు అధికారులు వెల్లడించారు. ఇక అన్ని డివిజన్లలో ఓటింగ్ సజావుగా సాగినప్పటికీ పోలింగ్ బూత్‌ల దొరక్కపోవడంతో అనేక మంది ఓటర్లు ఇబ్బందులను ఎదుర్కోవలసి వచ్చింది. వెబ్ కాస్టింగ్ ఏర్పాటుతో పోలీసు అధికారులు సైతం మంచి సహకారాన్ని అందించారు. కొన్ని పోలింగ్ స్టేషన్ల వద్ద తాగునీటి వసతులను కల్పించకపోవడంతో ఓటర్లు ఇబ్బంది పడ్డారు. సున్నితమైన ప్రాంతాల్లో పోలీసు బలగాలు ముందస్తుగానే దృష్టిసారించి పటిష్టమైన చర్యలు చేపట్టి ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు తోడ్పాటునందించారు. కొన్ని చోట్ల ఈవీఎంలు మొరాయించాయి.

**ఓట్లు గల్లంతు..**

ఈసారి గ్రేటర్ ఎన్నికల్లో తమ ఓటుహక్కును కోల్పోవాల్సి వచ్చిందని పలువురు ఆరోపించారు. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలార్‌దేవ్‌పల్లి, పద్మశాలీపురం, మధుబన్‌కాలనీ, బాబుల్‌రెడ్డినగర్, శివరాంపల్లి, బుద్వేల్, రాజేంద్రనగర్, రాంబాగ్, హైదర్‌గూడ, పాషకాలనీల్లో ఓటర్‌కార్డు ఉన్నప్పటికీ జాబితాలో పేర్లు గల్లంతైనట్లు ఓటర్లు ఆరోపించారు.

**పోలింగ్ బూత్‌ల వద్ద నాయకులు హల్ చల్..**

ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగినప్పటికీ పలు పోలింగ్ బూత్‌ల వద్ద కొన్నిరాజకీయ పార్టీల నాయకులు ఓటర్లను ఆకర్షించేందుకు పోలింగ్ నిబంధనలను ఉల్లంఘించే యత్నంచేశారు. ప్రధానంగా మణికొండ, పుప్పాలగూడ, నార్సింగి, మంచిరేవుల పద్మశాలీపురం, మైలార్‌దేవ్‌పల్లి, కాటేదన్, గణేశ్‌నగర్ ప్రాంతాల్లో కొన్నిసార్లు నాయకులు బూత్‌ల్లోకి దూసుకువచ్చే ప్రయత్నం చేశారు. ముందుగానే పసిగట్టిన పోలీసుల వారిని చెదరగొట్టి ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా వ్యవహరించారు.


రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని నార్సింగి పోలింగ్ కేంద్రంలో బారులు తీరిన ఓటర్లు


మైలార్‌దేవ్‌పల్లిలో ఓటరు స్లిప్‌లు అందిస్తున్న ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్, తదితరులు


నర్కూడలో ఓటు హక్కును వినియోగించుకున్న జెడ్పీటీసీ తన్వి దంపతులు, తదితరులు


కుటుంబ సభ్యులతో కలిసి ఓటు వేసిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్


మైలార్‌దేవ్‌పల్లిలో ఓటు హక్కు వినియోగించుకున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్


ఓటు వేసిన 82 ఏండ్ల వృద్ధుడు


లోక్‌సభ ఎన్నికల్లో మొదటిసారి ఓటు హక్కును వినియోగించుకున్న యువ ఓటర్లు


కుటుంబ సభ్యులతో కలిసి ఓటు వేసిన కార్పొరేటర్ మహాలక్ష్మిరామన్‌గౌడ్


శంషాబాద్ ఆర్బీనగర్‌లో ఓటు వేసిన అనంతరం కౌన్సిలర్ కొన్నమొల్ల భారతమ్మ, తదితరులు


లోక్‌సభ ఎన్నికల్లో ఓటు వేసిన యువతతో యూసుఫ్‌గూడ కార్పొరేటర్ రాజ్‌కుమార్


యూసుఫ్‌గూడలో ఓటు వేసిన అనంతరం ఓటర్లు..


లోక్‌సభ ఎన్నికల్లో ఓటువేసిన యువతతో కాంగ్రెస్ నాయకుడు నవీన్‌యాదవ్


ఫిలింనగర్‌లో ఓటు వేసేందుకు వచ్చిన మహిళలు


జూబ్లీహిల్స్‌లోని ఒబుల్ రెడ్డి స్కూల్‌లో ఓటు వేసేందుకు క్యూలైన్లో నిలబడిన ఓటర్లు


సోమాజిగూడలో బీఆర్ఎస్ నేత కె.ప్రసన్నరామ్మూర్తి కుటుంబ సభ్యులు


కోకాపేటలో ఓటుహక్కును వినియోగించుకున్న మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చంద్రశేఖర్ దంపతులు

# అన్ని ప్రాంతాల్లో పోలింగ్ ప్రశాంతం

జూబ్లీహిల్స్, మే 13: జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో లోక్‌సభ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. జూబ్లీహిల్స్ అసెంబ్లీ సెగ్మెంట్‌లోని 134 లొకేషన్లలో 329 పోలింగ్ బూత్‌లు ఏర్పాటుచేశారు. ఆయా పోలింగ్ బూత్‌లలో ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ మందకొడిగా సాగింది. ఎండల ప్రభావంతో ఉదయం ముమ్మరంగా జరుగుతుందనుకున్న పోలింగ్ సరళి మధ్యాహ్నం 3 గంటల వరకు 32.37 శాతం మాత్రమే నమోదైంది. వృద్ధులు, కొత్త ఓటర్లు ఓటు వేసేందుకు ఉత్సాహం కనబరిచారు. గత లోక్‌సభ ఎన్నికల్లో 39.80 శాతం పోలింగ్ నమోదుకాగా ఈ ఎన్నికల్లో 45 శాతం పోలింగ్ దాటింది. కాగా ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నమోదైన 47.49 శాతం పోలింగ్‌కు ఇది తక్కువగా ఉండడం విశేషం. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ఆయా పోలింగ్ బూత్‌ల పరిధిలో ప్రముఖులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. పోలింగ్ శాతం పెంచేందుకు జీహెచ్‌ఎంసీ యూసీడీ విభాగం ఆధ్వర్యంలో సీనియర్ సిటిజన్స్‌కు, పీడబ్ల్యూడీ ఓటర్లకు ప్రత్యేక వాహనాల సౌకర్యం, వీల్ ఛైర్లు ఏర్పాటుచేసి స్వచ్ఛంద సంస్థల సౌజన్యంతో వలంటీర్లతో పోలింగ్ కేంద్రాలకు తరలించారు. ఎన్నికల ప్రక్రియ పకడ్బందీ నిర్వహించడంతో పాటు పటిష్ట పోలీసు బందోబస్తు మధ్య పోలింగ్ జరిగేలా అధికారులు చర్యలు తీసుకున్నారు.


**గతంతో పోలిస్తే పెరిగిన ఓటింగ్‌శాతం..**

బంజారాహిల్స్: ఖైరతాబాద్ నియోజకవర్గంలో గత ఎన్నికంటే మెరుగైన పోలింగ్ శాతం నమోదైంది. సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలోకి వచ్చే ఖైరతాబాద్ అసెంబ్లీ పరిధిలోని బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, వెంకటేశ్వరకాలనీ, సోమాజిగూడ, ఖైరతాబాద్, హిమాయత్‌నగర్ డివిజన్లలో పోలింగ్ ఉదయం మందకొడిగా ప్రారంభమయింది. పలు పోలింగ్ కేంద్రాలలో తొలి 3గంటల్లో కేవలం 10 నుంచి 12శాతం ఓటింగ్ మాత్రమే నమోదు కావడం విశేషం. కాగా మధ్యాహ్నం నుంచి అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు బారులు తీరి తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. బస్తీలతో పాటు కాలనీవాసులు కూడా పెద్ద సంఖ్యలో క్యూలైన్లలో నిలబడి ఓటు వేయడంతో పోలింగ్‌శాతం పెరుగుతూ వచ్చింది. సాయంత్రం 5గంటలకు 47.65శాతం మంది తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఎండవేడిమి తక్కువగా ఉండడంతో పోలింగ్‌శాతంలో గణనీయంగా పెరుగుదల కనిపించింది. 6గంటల దాకా గడువు పెంచిన విషయం తెలియకపోవడంతో ఓటర్లు పలు కేంద్రాల్లో 5 గంటలు దాటడంతో పరుగులు పెట్టడం కనిపించింది.


బంజారాహిల్స్ రోడ్ నం.12లోని ఎన్‌బీటీనగర్‌లో ఓటు వేసేందుకు క్యూలైన్లో నిలబడిన ఓటర్లు


ఎంజీఎం పాఠశాలలో ఓటు వేసిన దంపతులు


నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రానికి వస్తున్న వృద్ధులు


హిమాయత్‌నగర్‌లో సిరా గుర్తును చూపుతున్న బీఆర్ఎస్ నేత రాజేందర్‌కుమార్, తదితరులు


మణికొండలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి కుటుంబ సభ్యులు


హిమాయత్‌నగర్‌లో ఓ వృద్ధురాలిని వీల్ చైర్‌పై తీసుకువస్తున్న దృశ్యం


సిబ్బంది సాయంతో వృద్ధురాలు..


ఖానాపురంలో ఓటుహక్కును వినియోగించుకున్న నాయకులు, ప్రజలు


మైలార్‌దేవ్‌పల్లి లక్ష్మిగూడలో సిరా గుర్తును చూపిస్తున్న యువకులు


నార్సింగిలో ఓటువేసిన బీఆర్ఎస్ నాయకులు, మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకటేశ్‌యాదవ్